## క్లుప్తంగా

### ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతుల దహనం



మనుస్మృతి ప్రతులు దహనం చేస్తున్న దళిత, ప్రజా సంఘాల నాయకులు

**దేవరకొండ:** దేవరకొండ పట్టణంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి (మనుధర్మశాస్త్రం) గ్రంధ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా బహుజన నాయకుడు ఏకుల రాజారావు, ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి వెంకటయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నూనె సురేష్, బోయిని చంద్రమౌళి, ఎర్ర ఆంజనేయులు, భాస్కరాచారి, రాజు, పెద్దులు, ప్రభు, వెంకటయ్య, శేఖర్, లక్ష్మయ్య, శంకర్, రాములు తదితరులున్నారు.

### ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే



మిర్యాలగూడలోని 25వ వార్డులో సర్వే చేస్తున్న వార్డు ఆఫీసర్ సతీష్

**మిర్యాలగూడ టౌన్:** మిర్యాలగూడ మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగింది. 25వ వార్డులో కాంగ్రెస్ వార్డు ఇన్‌చార్జ్ గోదాల జానకిరాంరెడ్డితో పాటు వార్డు ఆఫీసర్ ఇంటింటి సర్వేను నిర్వహించారు. ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వద్దకు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. వారి వెంట స్థానికులు పాదిల వినోద్, కేతావత్ భీమ్లానాయక్, సుదర్శన్, లక్ష్మీదుర్గ, వెంకట్‌రెడ్డి, ఓరుగంటి శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ

**కొండమల్లేపల్లి:** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో బుధవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలంమాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎదుళ్ల ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శిగా హజరాల రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం శ్రీశైలం మాట్లాడుతూ.. ఫిబ్రవరి 3న హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై నిర్వహించే వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడెపు నాగార్జున మాదిగ, తరి ఏడుకొండలుమాదిగ, మారుపాక గోపాల్, పంది శ్రీను, గద్దం శ్రీరాములు, జాను, బక్కలయ్య, అనిల్, సాలయ్య, వస్కుల శ్రీను పాల్గొన్నారు.

### ఓపెన్ స్కూల్ అడ్మిషన్ గడువు పెంపు

**త్రిపురారం :** ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్లు పొందేందుకు ప్రభుత్వం స్పెషల్ అడ్మిషన్ పేరుతో ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు చెన్నాయిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ సైదిరెడ్డి, సహాయ కోఆర్డినేటర్ మాలోతు దశరథ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువును మధ్యలో ఆపేసిన వారు, ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించలేని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 10వ తరగతి అడ్మిషన్‌కు రికార్డు షీట్, ఆధార్ కార్డు, పాస్ ఫొటో, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ ఫొటోలు, ఇంటర్ అడ్మిషన్ కోసం టెన్త్ మెమో, టీసీ, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్ ఫొటోలతో చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 98495 73645, 85559 17912 ఫోన్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

### ఏసుక్రీస్తు మార్గంలో నడవాలి

**మిర్యాలగూడ:** ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం క్రిస్మస్‌ను పురస్కరించుకుని మిర్యాలగూడలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్‌తో కలిసి ఆయన కేక్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పొదిల శ్రీనివాస్, స్కైలాబ్‌నాయక్, మహబూబ్‌అలీ, గాజుల శ్రీను, మోయిజ్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



గుర్రంపోడు: రగ్గులు పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ మధు

# క్రిస్మస్ వేడుకలు



చింతపల్లిలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు



హాలియా: దుస్తులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్



పెద్దవూర: బట్టుగూడెం చర్చిలో..



డిండి: చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



అడవిదేవులపల్లి: జిలకరకుంటతండాలోని సీయోను చర్చిలో క్రిస్మస్ వేడుకలు



కొండమల్లేపల్లి: ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



హాలియా: ముక్కామల సీఎస్ఐ క్రీస్తు దేవాలయంలో క్రిస్మస్ వేడుకలు



దేవరకొండ: షాలోం ఆశ్రమ చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు



దేవరకొండ: క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



కొండమల్లేపల్లిలో క్రిస్మస్ వేడుకలు

### హైమాస్ట్ లైట్లు ప్రారంభం



హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ టూటౌన్:** పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన భారీ హైమాస్ట్ లైట్లను బుధవారం రాష్ట్ర, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ, శివారు ప్రాంతాలకు ప్రత్యేక నిధులతో సీసీ రోడ్లు వేస్తున్నామని తెలిపారు. పట్టణంలో ప్రతిరోజు తాగునీటి సరఫరా చేయడానికి 15 తాగునీటి ట్యాంకులు నిర్మిస్తున్నామని, వచ్చే వేసవి నాటికి పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ ఇంతియాజ్, నాయకులు బాబా, వంగూరి లక్ష్మయ్య, ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు.

### మహిళలకు ఉచిత వైద్య శిబిరం



మందులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

**రామగిరి(నల్లగొండ):** నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్ ఏకలవ్య స్కూల్‌లో వికాస తరంగిణి, సేవాభారతి సంయుక్తంగా మహిళా ఆరోగ్య వికాస్ ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా బ్రెస్ట్ క్యాన్సర్, సెర్విక్స్ క్యాన్సర్ అవగాహన, క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం మహిళలకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు జీకే.చారి, కేఆర్.చారి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ సిందూర, డాక్టర్ రామ్‌కుమార్, వికాస తరంగిణి జిల్లా బాధ్యులు ఎస్.ఈశ్వర్‌రెడ్డి, వై.సుజాత, వి.రాజేశ్వర్, నల్లగొండ శాఖ అధ్యక్షురాలు చొక్కారపు మాధవి, దుర్గలక్ష్మి, సరస్వతి, సువర్ణ, సేవాభారతి సభ్యులు తోగోటి రమేష్, భీమనపల్లి శ్రీకాంత్, గుంటి రామకృష్ణ, వీరేష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయం



కృష్ణమ్మకు చీర, సారెను సమర్పిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

• ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

**పెద్దవూర:** నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి తెలిపారు. పెద్దవూర, తిరుమలగిరిసాగర్ మండలాల్లోని 7,163 ఎకరాలకు సాగునీటిని అందించే ఉద్దేశ్యంతో డీ – 8, 9 కాలువ ద్వారా పూల్యా తండా సమీపంలో వరద కాలువపై రూ.2.47 కోట్లతో ఏర్పాటు చేసిన కుంకుడుచెట్టుతండా ఎత్తిపోతల పథకాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. కాలువకు నీటిని విడుదల చేసిన అనంతరం మాట్లాడుతూ.. లిఫ్టు ద్వారా కుంకుడుచెట్టు తండా, గాత్‌తండా, తూటిపేట తండా, పాశం వారిగూడెం, జానారెడ్డి కాలనీ, రంగుండ్ల, ఎల్లాపురంతండాలకు సాగునీరు అందనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా వచ్చే నెల 5న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఒకేరోజు 16వేల ఎకరాలకు పట్టదారు పుస్తకాలు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాకు చాలా చేశామని చెబుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఒక్క ఎకరాకు సాగు నీరందించలేదని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో లేని హామీలను సైతం ఏడాది కాలంలోనే అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఏఎంసీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, భగవాన్‌నాయక్, వినయ్‌రెడ్డి, మునిలాల్, సాగర్‌రెడ్డి పాల్గొన్నారు.



ధ్వజస్తంభానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

### వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ విగ్రహ ప్రతిష్ఠ

**పెద్దవూర:** మండలంలోని తుంగతుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో బుధవారం వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత గోవిందమాంబ విగ్రహాలు, ధ్వజస్తంభాలను వేదపండితులు ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విగ్రహాలు, ధ్వజస్తంభాల అడుగుభాగంలో నవధాన్యాలు, పంచలోహాలను వేసి పూజించారు. ఈ ఉత్సవాల్లో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, సాంబయ్య పాల్గొన్నారు.



### బోర్డు లేని పశువైద్యశాల

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఉన్న పశువైద్యశాల భవనానికి బోర్డు ఏర్పాటు చేయలేదు. దీంతో కొందరు పశువుల పెంపకం దారులు పశువైద్యశాల ఎక్కడ ఉందో తెలియక ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి పశువైద్యశాలకు బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

– కొండమల్లేపల్లి

## రిటైర్డ్ ఎంఈఓ నిమ్మల డాకాల్‌రెడ్డికి నివాళి

**హాలియా:** అనుముల మండలం యాచారం గ్రామానికి చెందిన రిటైర్డ్ మండల విద్యాధికారి నిమ్మల డాకాల్‌రెడ్డి అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి బుధవారం గ్రామంలోని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. డాకాల్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు నిమ్మల వేణుగోపాల్‌రెడ్డి, ఇరిగి శ్రీను, నిమ్మల నిరంజన్‌రెడ్డి, షేక్ జానీ తదితరులున్నారు.

**పీఆర్‌టీయూ నాయకుల సంతాపం**

రిటైర్డ్ మండల విద్యాధికారి నిమ్మల డాకాల్‌రెడ్డి మృతికి పీఆర్‌టీయూ టీఎస్ అనుముల మండల నాయకులు సంతాపం తెలిపారు. ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారిలో అనుముల, పెద్దవూర మండలాల విద్యాధికారులు గుండా కృష్ణమూర్తి, తరి రాము, పీఆర్‌టీయూ అనుముల మండల ప్రధాన కార్యదర్శి చెన్ను వెంకటరెడ్డి, రాష్ట్ర బాధ్యులు కొల్లి శ్రీనివాస్‌రెడ్డి, పెనుగొండ సుబ్బారావు, మందా సైదులురావు గౌతమ్, విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షుడు పాంపాటి పాండరయ్య, ప్రధాన కార్యదర్శి వాసుదేవుల పుల్లారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, వడ్లపల్లి నర్సిరెడ్డి, హనిమిరెడ్డి, రామలింగయ్య, షాబుద్దీన్, మనోహర్‌రావు, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి తదితరులున్నారు.



డాకాల్‌రెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

## వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం



దేవరకొండ: రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

**దేవరకొండ:** భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. బుధవారం వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకొని దేవరకొండలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ, నాయకులు గుండాల అంజయ్య, తూటుపల్లి రవికుమార్, కర్నాటి సురేష్, చెనమోని రాములు, వనం శ్రీనివాసులు, అప్పం అజయ్, వస్కుల సుధాకర్, అంకూరి నర్సింహ, ఛండీశ్వర్, జల్ద భాస్కర్, గంప ఫణి, రవి, హరి తదితరులు పాల్గొన్నారు.

**పేదల గుండెల్లో నిలిచిన ఆదర్శనేత వాజ్‌పేయి**

**మిర్యాలగూడ టౌన్:** అటల్ బిహారీ వాజ్‌పేయి పేద ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానేత అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని హౌజింగ్ బోర్డులో గల బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. వాజ్‌పేయి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, నాయకులు కనపర్తి సత్యప్రసాద్, ఎడ్ల రమేష్, నాగిరెడ్డి, పేదమాం భరత్, లక్ష్మారెడ్డి, బొట్టు సోములు, శేఖర్ తదితరులున్నారు.

**చింతపల్లిలో పండ్లు పంపిణీ**

**చింతపల్లి:** మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి సందర్భంగా బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ. సీనియర్ నాయకులు పిల్లి వెంకన్న, మాసని సైదులు, పరుషరాములు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ యాదవ్, కుందేల చెన్నయ్య యాదవ్, కుందేల శ్రీశైలం, బూత్ అధ్యక్షులు గజ్జె అభినవ్, పాలకూర రాజు, గుండ్లపల్లి లక్ష్మణ్, జక్కుల రమేష్, బినమోని లింగం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

**బధిరుల ఆశ్రమ పాఠశాలలో..**

**కొండమల్లేపల్లి:** అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా బుధవారం కొండమల్లేపల్లి మండలంలోని జోగ్యతండా సమీపంలో ఉన్న బధిరుల ఆశ్రమ పాఠశాలలో బీజేపీ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం ఎస్‌వీఆర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు, గిన్నెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలునాయక్, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ మాజీ కన్వీనర్ నక్క వెంకటేష్‌యాదవ్, చెనగోని శివగౌడ్, జంగిటి మల్లేష్‌యాదవ్, సుధాకర్, భూతరాజు భరత్, అంజియాదవ్, చందునాయక్, చందు, అభి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



చింతపల్లిలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



కొండమల్లేపల్లి: విద్యార్థులకు భోజన ప్లేట్లు అందజేస్తున్న నాయకులు